ప్రొఫెసర్ బాలకృష్ణకు ఘన నివాళి

రాజానగరం : ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ రాజనీతి శాస్త్ర విభాగ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ బివివి.బాలకృష్ణ ఈ నెల 25న గుండెపోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ సెమినార్ హాల్లో సోమవారం సంతాప సభ నిర్వహించారు. విసి వై.శ్రీనివాసరావు బాలకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ బాలకృష్ణ మృతి తీరని లోటు అన్నారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. రిజిస్ట్రార్ జి.సుధాకర్ మాట్లాడుతూ జీవిత కాలంలో నన్నయ అధ్యయన కేంద్రం ద్వారా "తూర్పుగోదావరి జిల్లా రాజకీయాలు" అనే పుస్తకాన్ని ఆయన రచించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆచార్య డి.జ్యోతిర్మయి, పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు పాల్గొన్నారు.

వరద కష్టాలు...

వరద నీటిలో గురజాపు లంక పోస్టాఫీసు

నీటిమట్టం వివరాలు..
కాటన్ బ్యారేజీ వద్ద : 14.50 అడుగులు
అవుట్ ఫ్లో : 14.01 లక్షల క్యూసెక్కులు
భద్రాచలం వద్ద : 42.80 అడుగులు
ధవళేశ్వరం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది.

- లంకల్లో స్తంభించిన జనజీవనం
- పలు గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు
- పనుల్లేక ఇంటికే పరిమితమైన కూలీలు
- వరద నీటిలోనే నానుతున్న పంటలు
- కాటన్ బ్యారేజీ వద్ద స్థిరంగా ప్రవాహం

గోదారి వరద లంకవాసులను నానా కష్టాలకు గురిచేస్తోంది. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని లంకలు పది రోజులుగా వరద నీటిలో నానుతున్నాయి. దీంతో జనజీవనం పూర్తిగా స్తంభించింది. కొన్ని గ్రామాలకు బాహ్యప్రపంచంతో సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. పనుల్లేక ఇళ్లకే పరిమితం అవ్వడంతో వ్యవసాయ కూలీలు ఉపాధికి దూరమయ్యారు. ఆర్థిక సాయం కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. మరోపక్క పంటలను కోల్పోయి రైతులు ఏం చేయాలో తేలిక అయోమయంలో పడ్డారు.

:: ప్రజాశక్తి - యంత్రాంగం ::

నానుతన్న పంటలు, ఇళ్లు

రామచంద్రపురం : వరద నీటి ఉధతి నిలకడగా కొనసాగుతుంది. ఇప్పటికే గోదావరి లంకల్లోని పంట పొలాలు నీట మునిగి తీవ్ర నష్టం మిగిల్చాయి. లంకల్లో పండించే అరటి, బొప్పాయి, కూరగాయల పంటలు నీట మునిగి పాడయ్యాయి. సేరి లంకలో అపరాల పంటలు మినుము, పెసర, నువ్వులు పంటలు పూర్తిగా నీటిలో మునగడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. గోదావరి నీటిమట్టం పూర్తిగా తగ్గుముఖం పడితే గాని నష్టం కొలిక్కి రాదు.

కపిలేశ్వరపురం : మండలంలో కేదార్లంక, నారాయణలంక, వీధి వారిలంక, అద్దంకివారిలంక, పల్లపులంక, కోరుమిల్లి, కపిలేశ్వరపురం, తాతపూడిలో గోదావరి వరద ఉధతి కొనసాగుతుంది. ఇప్పటికే లంక గ్రామాల్లోని ఉద్యాన పంటలు నీట మునిగి దెబ్బతిన్నాయి. కూరగాయ పంటలు పనికి రాకుండా పోవడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. వరద ఉధతి నేపథ్యంలో లంక గ్రామాల్లో 5 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు మండల స్థాయి అధికారులను, సిబ్బందిని నియమించామని తహశీల్దార్ రాజరాజేశ్వరి తెలిపారు. నారాయలంకలో రామచంద్రపురం ఆర్డిఓ సుధాసాగర్, తహసిల్దార్ రాజరాజేశ్వరితో కలిసి, వరద పరిస్థితిని సమీక్షించారు. వారివ వెంట విఆర్ఒలు వెంకటేశ్వరరావు, ప్రసాద్, ఇతర సిబ్బంది ఉన్నారు.

ముమ్మిడివరం : వర్షాలకు తోడు వరద ప్రభావంతో మండలంలో లంక ఆఫ్ ఠానేలంక, కూనలంక, గురజాపులంక తదితర గ్రామాల్లో పలుకాలనీలో ముంపునకు గురయ్యాయి. వీరి పడవలపైనే రాకపోకలు కొనసాగిస్తున్నారు. మండల ప్రత్యేక అధికారి మరియు డ్వామా పథక సంచాలకులు మధుసూదన రావు, తహశీల్దార్ శ్రీను నాయక్ గ్రామ రెవెన్యూ అధికారులు వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు వివిధ శాఖల అధికారులు వరద పరిస్థితిని అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేస్తున్నారు.

చేతిలో చిల్లి గవ్వలేక...

కోనసీమ జిల్లాలో వ్యవసాయ కూలీలే అధిక భాగం నివశిస్తున్నారు. ముఖ్యంగా మామిడికుదురు, ముమ్మిడివరం, సఖినేటిపల్లి, రాజోలు, పి.గన్నవరం, ఐ.పోలవరం లంకల్లో వ్యవసాయ పనులు, పాడి, కొబ్బరి వలుపు, దింపు పనులను నిర్వహించుకుంటూ వేలాది మంది కూలీలు జీవనం సాగిస్తున్నారు. వందలాది మంది మత్స్యకారులు చేపల వేట చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. మైదాన ప్రాంతాలకు చెందిన వారు కూడా లంకల్లో పనులపై ఆధారపడి ఉన్నారు. వరదల కారణంగా వీరంతా పనులను కోల్పోయారు. పనుల్లేక చేతిలో చిల్లి గవ్వ లేక నానా ఇబ్బందులు పడుతున్నామని పలువురు వాపోయారు. తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సాయం అందలేదని, రేషన్ బియ్యంతోనే కాలం వెళ్లదీస్తున్నామని వారు తెలిపారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

గురజాపు లంకలో వరదనీటిలోనే వెళ్తున్న ప్రజలు

పడవలపైనే పాఠశాలలకు

ముమ్మిడివరం : మండలంలో లంక గ్రామాల్లోని విద్యార్థులు పడవలపైనే పాఠశాలలకు వెళ్తున్నారు. మర పడవలపై కిలోమీటర్ల మేర ప్రయాణం సాగించి పాఠశాలలకు వెళ్లాల్సిన పరిస్థితి. ఎవరికైనా ఆరోగ్య సమస్య తలెత్తితే మర పడవలు తప్ప వేరే గత్యంతరం లేదు.

సఖినేటిపల్లి మండలం టేకిశెట్టివారిపాలెంలో ఏటిగట్టుపై నిర్వాసితుల గుడారాలు

21,492 కుటుంబాలపై ప్రభావం

అమలాపురం : గోదావరి వరదలు కారణంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 12 మండలాల్లో 47 ఆవాసాలు ముంపు బారిన పడ్డాయని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. వరద ప్రభావంతో 21,492 కుటుంబాలు ముంపు బారిన పడ్డాయన్నారు. సహాయ కార్యక్రమాలు నిమిత్తం 75 బోట్లను వినియోగిస్తున్నామన్నారు. అల్లవరం మండలం బోడసకుర్రు, ముమ్మిడివరం మండలం ఠానేలంకలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 293 కుటుంబాలకు చెందిన 809 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. 8,600 ఆహార ప్యాకెట్లు, 2,300 వాటర్ ప్యాకెట్లు, 13,736 వాటర్ క్యాన్లు సరఫరా చేశామన్నారు. ఒక కచ్చా గృహం, ఏడు గృహాలు పాక్షికంగా, ఐదు గుడిసెలు దెబ్బతిన్నాయన్నారు. 60 వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. 16,182 కుటుంబాల్లో 15,592 కుటుంబాలకు బియ్యం, నిత్యావసరాలు అందించామనా్రరు. రూ.3వేల ఆర్థిక సాయం అందించేందుకు 327 కుటుంబాలను గుర్తించామన్నారు.

ఆడపిల్లలను చదివిద్దాం...

ప్రజాశక్తి- గోకవరం

ఆడపిల్లలను చదివిద్దాం... ఆడపిల్లలను రక్షిద్దాం అని కోరుకొండ ఐసిడిఎస్ సూపర్ వైజర్ పి.ఇందిరారాణి అన్నారు. సోమవారం గోకవరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 18 నుంచి ఆగస్టు 30 వరకు 8, 9, 10 తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. బాలల హక్కులు, బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు జరగకుండా విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్ఎం పిఎస్ఎన్.రెడ్డి, జిఎంఎస్కె. సత్యవతి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

గోకవరం ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా రజిని

ప్రజాశక్తి- గోకవరం

గోకవరం ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా అంబటి రజిని సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన డి.హేమకుమారి ఎన్‌టిఆర్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. దీంతో డిటిగా విధులు నిర్వహిస్తున్న అంబటి రజిని ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తహశీలార్ కార్యాలయం సిబ్బంది, విఆర్ఒలు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

అధికారులు నిబద్ధతతో పనిచేయాలి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని కమిషనర్ కేతన్‌గార్గ్ అన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక అనంతరం ఆయనర మాట్లాడారు. అవుట్ డోర్ అధికారులు ప్రతి రోజూ తప్పకుండా ఫీల్డ్ విజిట్‌లకు వెళ్లాలన్నారు. ప్రత్యేకంగా వార్డు పరిపాలనా కార్యదర్శులకు తమ విధులపై దిశానిర్దేశం చేశారు. వార్డు సచివాలయ కార్యదర్శులు ప్రతి రోజూ వార్డు పరిధిలో 10 ఇళ్లకు వెళ్లి వారితో మాట్లాడాలన్నారు. నగరపాలక సంస్థ అందించే సేవలను పరిశీలించాలన్నారు. వార్డు పరిపాలనా కార్యదర్శి ఫిర్యాదుల పరిష్కార అధికారిగా వ్యవహరించాలన్నారు. ప్రతి రోజు ఫిర్యాదులను స్వీకరించాలన్నారు. వాటి పరిష్కారం కోసం పనిచేయాలన్నారు. వార్డు ప్లానింగ్ మరియు రెగ్యులేషన్ కార్యదర్శులు నగరంలోని ఆక్రమణల వివరాలను సేరించలన్నారు. శానిటేషన్ కార్యదర్శులు డ్రెయిన్లను పరిశీలించాలని, చెత్త లేకుండా చూడాలన్నారు. పెన్షన్ల పంపిణీ విషయంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలన్నారు. 31న డబ్బులు డ్రా చేసుకుని సిబ్బందికి అదంఇంచాలన్నారు. 1వ తేదీ ఉదయం 5గంటల నుంచే పంపిణీ ప్రారంభించాలన్నారు. మొదటి రోజే నూరు శాతం పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ పిఎం.సత్యవేణి, ఎస్ఇ జి.పాండురంగారావు, డిప్యూటి సిటీ ప్లానర్, నగరపాలక సంస్థ సిబ్బంది, సచివాలయ పరిపాలనా కార్యదర్శులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ కేతన్‌గార్గ్

విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-నల్లజర్ల

దూబచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి 10వ తరగతిలో పాఠశాలలో ద్వితీయ స్థానం సాధించిన మందపాటి రవి నాగదుర్గారావు విద్యా కోసం ఉపాధ్యాయులు రూ.20వేల సాయం అందించారు. రవి తండ్రి వీరబాబు లారీ నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గత నెలలో శ్రీకాకుళంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు విరిగిపోయి మంచానికే పరిమితం అయ్యాడు. వైద్య ఖర్చులకు కూడా డబ్బులు లేని సందర్భంలో కుమారుడిని చదవించలేదని పరిస్థితి వచ్చింది. విషయం తెలుసుకున్నఉపాధ్యాయుడు బొందల శ్రీనివాసరావు ఇతర ఉపాధ్యాయుల సాయంతో రూ.20వేల సాయం అందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం బి.సుమతి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు వల్ల విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఈ సాయం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాలతీ పద్మ, దీప్తి, భీమా, కౌండిన్య, సతీష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఇన్ సర్వీస్ కోటాపై సిఎంతో మాట్లాడతా...

ప్రజాశక్తి-నల్లజర్ల

గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులకు పీజీ కోర్సుల్లో ఇన్ సర్వీస్ కోటా విషయంలో జారీ అయిన కొత్త జిఒ విషయమై సిఎం చంద్రబాబుతో మాట్లాడతానని గోపాలపురం ఎంఎల్ఎ మద్దిపాటి వెంకట్రాజు తలెఇపారు. ఇన్ సర్వీస్ కోటాను గతం మాదిరిగానే కొనసాగించాలని పిహెచ్‌సి వైద్యులు సోమవారం ఎంఎల్ఎను కలిశారు. నిబంధనలను మార్చి తమకు అన్యాయం చేయొద్దని కోరారు. కొత్తగా జారీ చేసిన జిఒ 85ను రద్దు చేయాలన్నారు. దీనిపై ఎంఎల్ఎ స్పందించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌ని స్వయంగా కలిసి వివరిస్తామన్నారు. ఎంఎల్ఎను కలిసిన వారిలో వైద్యులు డి.సాంబశివరావు, టి.గంగాధరరావు, మహ్మద్ సిరాజ్ ఉద్దీన్, డి.సంజీవ్‌కుమార్, హరిచందన, ప్రశాంత్, భవాని, సతీష్, స్వర్ణ, ఆంధ్రప్రదేశ్ వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు జివివి.ప్రసాద్ ఉన్నారు.

ఒఎన్‌జిసి ఆధ్వర్యంలో హైడిశ్చార్జి పంపు ఏర్పాటు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం ప్రతినిధి

కలెక్టరేట్ నుంచి వచ్చిన అభ్యర్థనకు ప్రతిస్పందనగా ధవళేశ్వరంలోని లోతట్టు ప్రాంతంలో నీటి తరలింపు కోసం సాయిబాబా గుడి వద్ద ఒఎన్‌జిసి ఆధ్వర్యంలో హై డిశ్చార్జి పంపు ఏర్పాటు చేశారు. నర్సాపూర్ ప్రాంతం నుంచి ఒక మొబైల్ ఎయిర్ కంప్రెషర్ దాని రిగ్ ఆపరేషన్లలో ఒకదాని నుంచి దీన్ని తీసుకొచ్చారు. దీని వల్ల డ్రెయినేజీ నీరు తరలింపు వేగవంతం కానుంది. ఈ సందర్భంగా అసెట్ మేనేజర్ శాంతనుదాస్ మాట్లాడుతూ, బాధ్యతాయుతమైన సంస్థగా ఒఎన్‌జిసి రాజమండ్రి అసెట్ పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు. సామాజిక కార్యక్రమాల్లో పాలుపంచుకుంటుందన్నారు.

తహశీల్దార్ హేమకుమారికి వీడ్కోలు

గోకవరం : సార్వత్రిక ఎన్నికల నిమిత్తం బదిలీపై గోకవరం తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన హేమకుమారి ఎన్‌టిఆర్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి తహశీల్దార్ రజిని ఆధ్వర్యంలో స్పింది హేమకుమారిని శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి తహశీల్దార్ రజిని మాట్లాడారు. హేమకుమారి ఎంతో నిబద్ధతగా విధులు నిర్వహించాలరన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ గోవిందు, ఆర్ఐ ఇందిరా ప్రియదర్శిని, రాములు, ఎంఎస్ఒ సునీత, ఎఎస్ఒ గంగాభవాని, సర్వేయర్లు పాల్గొన్నారు.

సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి

రాజమహేంద్రవరం ప్రతినిధి : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సమన్వయంతో పరిష్కరించాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్‌సిలో ప్రజల నుంచి 114 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించే అర్జీలను పరిష్కారం కోసం అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో 108, ఆఫ్ లైన్‌లో 6 అర్జీలు వచ్చాయన్నారు. రెవెన్యూకు సంబంధించి 43, పంచాయతీ రాజ్‌కు 20, పోలీసు శాఖకు సంబంధించి 12, హౌసింగ్‌కు 6, ఇతర శాఖలకు సంబంధించి 33 అర్జీలు అందాయన్నారు.

విఒఎల సమస్యలను పరిష్కరించాలి

నిడదవోలు : వెలుగు విఒఎల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘ గౌరవ అధ్యక్షులు జువ్వల రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విఒఎల సంఘం నిడదవోలు మండల కమిటీ ఎన్నిక సోమవారం జరిగింది. అధ్యక్షులుగా మందపాటి సత్యవతి, ఉపాధ్యక్షులుగా ఏలూరి అనురాధ, కార్యదర్శిగా గెద్దాడ రజిత, సహాయ కార్యదర్శిగా దొడ్ల సురేఖ, కోశాధికారిగా గుండుమెల్లి వరలక్ష్మి, సభ్యులుగా సత్య, రాధ, బాధనాల రత్నకుమారి, గొట్టిపాటి విజయ, పోతన చిన్నరత్నకుమారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భగా సత్యవతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాంబాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విఒఎలు 18 ఏళ్లుగా పనిచేస్తున్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి అమలు చేయడానికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. చాలీచాలని ఆదాయంతో కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. రెండేళ్ల క్రితం రూ.40 లక్షలతో మహిళా మార్ట్‌ను ఏర్పాటు చేయించారన్నారు. అప్పటి నుంచి విఒఎలకు లక్ష్యాలను విధిస్తూ ఇబ్బందులు పెడుతున్నారన్నారు. గ్రూప్ సభ్యులు గ్రామాల్లోని కిరాణా షాపుల వద్ద సరుకులు కొనుగోలు చేస్తున్నారన్నారు. మార్ట్‌లకు రావట్లేదన్నారు. అయినప్పటికీ లక్ష్యాలు పెడుతూ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారన్నారు. తక్షణమే విఒఎల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

అగ్ని ప్రమాదాల నివారణపై శిక్షణ

రాజానగరం : కాకినాడ గ్రూప్-18 ఆంధ్రా బెటాలియన్ ఆధ్వర్యంలో గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం(జిజియు)లో జరుగుతున్న వార్షిక శిక్షణ శిబిరంలో భాగంగా ఎన్‌సిసి కేడెట్లకు అగ్ని ప్రమాదాల నివారణపై సోమవారం శిక్షణ నిర్వహించారు. రాజమహేంద్రవరంకు చెందిన అగ్నిమాపక శాఖ అధికారులు జిజియు ప్రాంగణంలో మాక్‌డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆస్తి, ప్రాణ నష్టం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాజానగరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో గల చెత్తను తొలగించారు. క్యాంప్ కమాండర్ మేజర్ మహ్మద్ ఆసిఫ్, ఎన్‌సిసిస అధికారి ఎ.తేజేశ్వర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలల్లో సహపంక్తి భోజనాలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

శిక్ష సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం దుళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తిథి భోజన్ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని రాజమహేంద్రవరం డివైఇఒ ఇవిబిఎన్.నారాయణ తెలిపారు. దుళ్ల గ్రామానికి చెందిన ఈదర నందీశ్వరరావు స్వీట్స్, ఎన్నమని నరసింహమూర్తి అరటి పళ్లు, నాగిరెడ్డి పన్నీర్ కర్రీ, పాటూరి సుజాత ఒక బియ్యం బస్తా అందించారన్నారు. గత 22న ప్రారంభమైన శిక్షా సప్తాహ్ వారోత్సవాలు నేటితో ముగిశాయని నారాయణ తెలిపారు.

గోపాలపురం : మండలంలో తిథి భోజన్ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. రాజంపాలెం హైస్కూల్లో హెచ్ఎం డి.సంపూర్ణవిజయం ఆధ్వర్యంలో వేళ్ళచింతలగూడెం యుపి పాఠశాలలో హెచ్ఎం రత్నమణి అధ్యక్షతన దాతలు కొత్త జయసర్వేశ్వరరావు, లక్ష్మి దంపతుల సహకారంతో విద్యార్థులకు విందు ఇచాచరు. రూ.10వేల విలువ చేసే గొడుగులను విద్యార్థులకు పంపిణీ చేశారు. పెద్దాపురం పాఠశాలలో కార్యక్రమానికి ఎంఇఒ జి.శ్రీనివాసరావు హాజరయ్యారు. దాత కొర్లపాటి అన్నవరం సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచఎం కాకి పోసేరావు, ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, సనపల రాజశేఖర, జగతా శ్రీనివాస్, సిఆర్‌పి కె.నాగరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తాళ్లపూడి : మండలంలోని పలు పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయంలో శిక్ష సప్తాహ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బల్లిపాడు గ్రామంలోని జెబి పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన బి.వెంకటేశ్వరరావు జన్మదినం సందర్భంగా విందు ఏర్పాటు చేశారు. విద్యార్థులు, హెచ్ఎం గెడ్డం విజయ్‌కుమార్‌రాజు, ఉపాధ్యాయిని జి.వరలక్ష్మి పాల్గొన్నారు. రాగోలపల్లిలో హెచ్ఎం దున్నా దుర్గారావు దంపతులు సీట్లు పంచారు.

గోకవరం : గుమ్మళ్లదొడ్డి జడ్‌పిహెచ్ పాఠశాలలో హెచ్ఎం లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో సహపంక్తి భోజనాలు నిర్వహించారు. పిఎంసి ఛైర్మన్ పి.చిన్ని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.రామలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు కె.సత్యవతి, ఉప సర్పంచ్ ఉజవీర వెంకట సత్యనారాయణ, టిడిపి నాయకులు హరిబాబు, ఎన్.నారాయణ కుమార్, విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చాగల్లు : చాగల్లు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు దాతలు పట్టపు సుబ్రహ్మణ్యం, సత్యవతి దంపతుల ఆధ్వర్యంలో విందు ఏర్పాటు చేశారు. నూతన జాతీయ విద్యావిధానం ప్రారంభించి నాలుగేళ్లు పూర్తియిన సందర్భంగా 23 నుంచి 29 వరకు శిక్షా సప్తాహ్ వారోత్సవాలను నిర్వహించారు. ఇందులో భాగంగా సోమవారం ఈ కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులకు, పిఎంసి సభ్యులు, అంగన్‌వాడీ చిన్నారులు ఇందులో పాల్గొన్నారు. పిఎంసి ఛైర్మన్ ఇంటి శేఖర్, గ్రామపెద్దలు గండ్రోతు సూర్యనారాయణ, ఇంటి వీర్రాజు, మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పోలిశెట్టి శ్రీను, ఇంటి వీరబాబు, మిరియాల సతీష్‌బాబు పాల్గొన్నారని హెచ్ఎం శ్రీనివాసమూర్తి తెలిపారు

ఉండ్రాజవరం : శిక్షా సప్తాహ్ చివరి రోజు కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు అదనపు ఆహార పదార్థాలను దాతల సహకారంతో పంపిణీ చేసినట్లు ఎంఇఒ సిహెచ్.సక్సేనారాజు తెలిపారు. సోమవారం కమ్యూనిటీ మొబలైజేషన్ డే ను పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. మోర్తలో దాత చప్పిడి హనుమంతు, కూటమి నాయకులు, పిఎంసి ఛైర్మన్ పోలిశెట్టి దుర్గాభవాని, తమ్మిశెట్టి రామ సుబ్బారావు, పైపూరి నరేంద్ర, హెచ్ఎం ఎస్-ఎల్‌వి.ప్రసాదరావు పాల్గొన్నారు.

సహపంక్తి భోజనం చేస్తున్న డివైఇఒ నారాయణ

బేసిక్ జినోమిక్స్‌పై వర్కుషాపు ప్రారంభం

రాజమహేంద్రవరం : స్థానిక ఆర్ట్స్ కళాశాల బయలాజికల్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో 'బేసిక్ 'జినోమిక్స్ మరియు బయోఇన్ఫర్మేటిక్స్' అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించే వర్క్‌షాపు సోమవారం ప్రారంభమైంది. ప్రారంభ సమావేశంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్‌కె.రామచంద్ర మాట్లాడారు. ప్రకృతి, మానవ మనుగడ ఆధునిక జీవ శాస్త్ర పరిశోధనాంశాలపై ఆధార పడి ఉంటుందన్నారు. ఈ రంగాల్లో రాణించడం ద్వారా విద్యార్థులు జీవితంలో ఎదగడానికి ఎంతో అవకాశం ఉంటుందన్నారు. ఈ వర్కుషాప్‌లో విద్యార్థులకు ప్రయోగపూర్వక శిక్షణ ఇస్తారన్నారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్‌గా బయోకార్ట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అంకితకుమారి, బయోకార్ట్ మాలిక్యులర్ బయాలజిస్ట్ దిబ్యేందు బికాస్ వ్యవహరిస్తారన్నారు. బయోకార్డ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ వర్కుషాప్ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బోటనీ, జువాలజీ, బయోటెక్నాలజీ, మైక్రో బయోలజీ అధ్యాపకులు పాల్గొన్నారు.

తహశీల్దార్ సుధకు వీడ్కోలు

పెరవలి : తహశీల్దార్ డి.సుధకు సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఆమె మండలానికి తహశీల్దార్‌గా వచ్చారు. ఆదివారం రిలీవ్ అయ్యారు. తిరిగి ఏలూరు జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా విఆర్ఒలు, కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో వీడ్కోలు సభను నిర్వహించారు. పూలమాలలు, శాలువాలతో ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విఆర్ఒ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ సొంగరాజు మాట్లాడారు. నాయకులు, సిబ్బందిని సమన్వయం చేసుకుని ఆమె బాధ్యతలను విజయవంతంగా నిర్వహించారని కొనియాడారు. కొద్ది కాలంలోనే మంచి పేరు సంపాదించాలన్నారు. మరిన్న ఉన్నత స్థానాలను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కనకదుర్గ, రెవెన్యూ అధికారి పావని, డిటి సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

నేరాలు ఘోరాలు

చోరీ సొమ్ము, బంగారం స్వాధీనం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఇటీవల మండల కేంద్రమైన ప్రత్తిపాడు అగ్నిమాపక కేంద్ర వీధిలో పట్టపగలు జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు ఛేదించారు. సోమవారం ప్రత్తిపాడు సిఐ శేఖర్ బాబు తెలిపిన వరాలు ఇలా ఉన్నాయి. ప్రత్తిపాడుకు చెందిన ముచ్చకర్ల అప్పల స్వామి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఈనెల 25న దుండగులు పట్టపగలు దోపిడీకి పాల్పడ్డారు. ఈ కేసులో ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.2,50 లక్షల నగదు, 16 1/2 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. చోరీకి ప్రధాన నిందితుడు ఫిర్యాది అన్న కొడుకే కావడం విశేషం. అదుపులోకి తీసుకున్న వారిలో ప్రత్తిపాడుకు చెందిన ముచ్చికర్ల సాయిచరణ్, అలుగుల అజయ్, కాకినాడకు చెందిన బలసోడి ధనుష్, వంతాడి సత్యసాయి, ఏలేశ్వరం కు చెందిన అనమల గణేశ్వర్ ఉన్నారు. నిందుతులను ప్రత్తిపాడు కోర్టుకు తరలిస్తున్నామని తెలిపారు. ఈ కేసు ఛేదించడంలో ముఖ్య భూమిక పోషించిన పెద్దాపురం డిఎస్పి లలితా కుమారి, ప్రతిపాడు సిఐ శేఖర్ బాబు, ప్రత్తిపాడు, ఏలేశ్వరం, రౌతులపూడి ఎస్ఐలు పవన్‌కుమార్, సతీష్‌కుమార్, వెంకటేశ్వరరావులను జిల్లా ఎస్పి అభినందించారు.

మాజీ కౌన్సిలర్ ఆత్మహత్య

ప్రజాశక్తి - సామర్లకోట

మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గోపి దుర్గాభవానీ(35) ఆదివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు..పట్టణంలోని 7వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ గోపి దుర్గాభవానీ (35) ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భార్య, భర్తల మధ్య జరిగిన ఘర్షణతో మనస్తాపానికి గురైన ఆమె ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు బంధువుల ఫిర్యాదు మేరకు భర్త వెంకటేశ్వర రావును అదుపులోకి తీసుకుని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేటలో విద్యుత్ షాక్‌తో మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఎఎస్ఐ నూకరాజు తెలిపిన వివరాల మేరకు..జగ్గంపేట నెహ్రూ కాలనీకి చెందిన కింతాడ మంగ (40) తన ఇంటి వద్ద నీళ్ల పట్టేందుకు మోటార్ వైర్‌లను కరెంట్ ప్లగ్ లో పెడుతున్న సమయంలో విద్యుత్ షాక్ తగిలింది. దీంతో ఆమె అక్కడికక్కడే కుప్ప కూలీ మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

గుర్తు తెలియని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి - కొత్తపేట

గంటి పంచాయతీ పరిధిలోని లంకపేట ప్రధాన పంట కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు సోమవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సుమారు 40 నుంచి 45 ఏళ్ల మధ్య వయసుగల వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. గంటి విఆర్ఒ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు 9440904842, 08855243333 నెంబర్లలో సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

ఐదుగురికి జరిమానా

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలో మద్యం సేవించి వాహనం నడిపిన ఐదుగురుని డ్రంక్ డ్రైవ్‌లో అదుపులోకి తీసుకుని ఎస్ఐ ఎన్.రామకృష్ణ పెద్దాపురం కోర్టులో హాజరు పర్చారు. పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.హర్షవర్ధన్ ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధించారని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణంలోని కుమ్మర వీధిలో పెద్దపూడి వెంకటరమణ (26) అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో సోమవారం సిఐ సురేష్ సంఘటనా ప్రాంతానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి వంటిపై బురద అంటుకుని ఉండటం, ఇంటిలో మంచపై పడి ఉండటంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతునికి ఇంకా వివాహం కాలేదు. అతని బంధువులు స్థానికంగా లేకపోవడంతో వెంకట రమణ ఒంటరిగానే ఇంట్లో ఉంటున్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆదివారం రాత్రి వెంకట రమణ కొందరితో మద్యం సేవించినట్టు, అక్కడ వారిమధ్య వివాదం జరిగినట్టు ప్రచారం జరుగుతోంది. ఈ సంఘటనపై పోలీసులు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

పాఠశాలకు ఫర్నిచర్ బహూకరణ

ఆత్రేయపురం : తాడిపూడిలోని మెయిన్ పాఠశాలకు పేరిచర్ల భీమరాజు సోమవారం రూ.9 వేల విలువైన కుర్చీలు, ఐరన్ బల్లలు ఎంఇఒ ప్రసాదరావు, హెచ్‌ఎం ఎస్‌విఎస్.ప్రసాద్‌కు అందజేశారు. ఎంఇఒ పివి.ప్రసాదరావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సహకారం అందించిన భీమరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్ఎన్‌కెవి.ప్రసాద్ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

అమలాపురం రూరల్ : ప్రతి విద్యార్థి ప్రభుత్వం అందజేస్తున్న మౌలిక వసతులను సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలను సాధించాలని అమలాపురం ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి అన్నారు. సోమవారం సాకుర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ విద్యా మిత్ర కార్యక్రమాన్ని హెచ్‌ఎం పి.బాబూరావు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ గుత్తుల చిరంజీవిరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి, జెడ్‌పిటిసి పందిరి శ్రీహరిరామ గోపాల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ చిరంజీవిరావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అందజేసే కిట్లకు డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ విద్యార్థి మిత్ర అని పేరు పెట్టడం చాలా మంచి నిర్ణయం అన్నారు. పొలమూరి ధర్మపాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు చొల్లంగి సాయిబాబు, ఎం.సత్యనారాయణ, పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ ఈదరపల్లి విజయ వేణి, పొలమూరి రమణ, పాల్గొన్నారు.

యానాం వార్తలు

బీచ్‌లోకి వచ్చిన వరద నీరు

పెరుగుతున్న గోదావరి వరద

ప్రజాశక్తి - యానాం

యానాం వద్ద గోదావరి వరదనీరు అంతకంతకు పెరుగుతుంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు కారణంగా ఈ వరదనీటిని దిగువకు వదులుతున్నారు. యానాం మీదుగా ప్రవహించి సముద్రంలో కలుస్తోంది. దీంతో యానాం-ఎదుర్లంక వారధి వద్ద వరద ఉధృతి కొనసాగుతుంది. దీంతో యానాం పుష్కర్ ఘాట్, రాజీవ్ పార్క్ నీట మునిగాయి. ఓల్డ్ రాజీవ్ నగర్, గురు కృష్ణాపురం లోకి వరద నీరు రావడంతో మోటార్ల సహాయంతో నీటిని తోడుతున్నారు. ఇసుక బస్తాలను సిద్ధం చేసి అడ్డుకట్ట వేస్తున్నారు. బీచ్ మార్గంలోకి వరద నీరు రావడంతో రాకపోకలు నిలిపివేశారు.

ఆలయ కమిటీ సభ్యులతో చర్చిస్తున్న మల్లాడి కృష్ణారావు

ఆలయ కమిటీతో మల్లాడి భేటీ

ప్రజాశక్తి - యానాం

వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీతో పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లాడి మాట్లాడుతూ రూ.7 కోట్లతో ఆలయ ఫౌండేషన్, నిర్మాణ పనులు చేపట్టగా ఆగస్టు 4న నిర్మాణ పనులు పరిశీలించేందుకు తిరుపతి దేవస్థానం అధికారులు, కాంట్రాక్టర్లు యానాం వస్తున్నట్లు తెలిపారు. రాతితో నిర్మించబడే ఫస్ట్ ఫేస్ పనులను 120 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. సెకండ్ ఫేస్ పనులు వెంటనే ప్రారంభమవుతాయన్నారు. దీనికి రూ.6 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. ప్రజలందరూ ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, మంచాల సత్యసాయికుమార్, మల్లాడి శామ్యూల్, జి.రామారావు, కాపగంటి ఉమాశంకర్ పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - కోటనందూరు

విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని పెంచుకోవాలి శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్ సూచించారు. సోమవారం స్కూలు కెప్టెన్, హౌస్ కెప్టెన్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకునే వయస్సు లో బాధ్యతగా వ్యవహరించాలన్నారు.ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని చెప్పారు. పదేళ్లపాటు కష్టపడితే మంచి ఫలితాలు సాధించవచ్చున్నారు. మంచి పౌరులుగా మారేందుకు నాయకత్వ లక్షణాలపై పట్టు సాధించాలని తెలిపారు. విద్యార్థులు ఎవరి భవిష్యత్తుకు వారే మార్గదర్శకులని అన్నారు. నాయకత్వం వహించడమంటే బాధ్యత తీసుకోవడమే అన్నారు. దేశానికి కావాలసిన నాయకత్వ లక్షణాలను విద్యార్థి దశ నుంచి పెంపొందించుకోవాలన్నారు.

ప్రజారోగ్యం పట్ల అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రజారోగ్యం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ సరిత అన్నారు. సోమవారం స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు ప్రాంతాలలో ప్రజారోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమలను నిరోధించగలిగితే అనేక రోగాలు దరి చేరవన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష రాయ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్నదానం

ప్రజాశక్తి - గండేపల్లి

శిక్ష సప్తాహ కార్యక్రమంలో భాగంగా స్థానిక జడ్‌పి ఉన్నత పాఠశాలలో చాగంటి వీర వెంకట సత్యనారాయణ, వెల్లంపేట, వెంకటేశ్వర స్వామి ఆలయాల వద్ద గల ప్రభుత్వ పాఠశాలలో యలమటి కాశి, మాగంటి బాబి ఆర్థిక సాయంతో విద్యార్థులు అన్నదానం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లమాటి కాశీ, సంకవల్లి రమేష్, ఇప్పర్ల బాబి, హెచ్‌ఎం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

హెల్మెట్ వాడకంపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక ఐడియల్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ టి.సత్యనారాయణ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు మద్యపానం, మత్తు పానీయాలు సేవించి డ్రైవింగ్ చేయకూడదని అన్నారు. హెల్మెట్‌ను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వి నాగేశ్వరావు, డి.విశ్వనాథరాజు, ఎన్.శంకర్‌ప్రసాద్, జి.మార్తాండమ్, ఎం.గోపాలకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టీలు కంచాల పంపిణీ

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

భీమనపల్లిలోని జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం స్టీలు కంచాలను అందజేశారు. హెచ్‌ఎం నూకల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమలాపురానికి చెందిన ముప్పర్తి బాబులు సతీమణి ఆదిలక్ష్మి ద్వితీయ వర్థంతి సందర్భంగా వారి మనవడు రిషిత్ 100 స్టీల్ కంచాలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా స్టీలు కంచాలు అందజేసిన బాబులు కుటుంబ సభ్యులకు ఉపాధ్యాయులు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముప్పర్తి సత్యనారాయణ, సబ్బతి వెంకటేశ్వరరావు, రవితేజ, పవన్ కుమార్ ఉపాధ్యాయులు అరవ నాయుడు, రాయి వెంకటేశ్వరరావు, కామన మధుసూదనరావు, వేటూరి ప్రసాద్, బ్రహ్మారావు పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్‌కు సత్కారం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

రాష్ట్ర గ్రామీణాభివద్ధి శాఖ నూతన కమిషనర్ విఆర్ కృష్ణ తేజను సోమవారం తాడేపల్లిలో రాష్ట్ర సర్పంచుల సమాఖ్య కార్యవర్గ సభ్యురాలు పెనుమాల సునీత ఏడుకొండలు కలిసి ఘనంగా సన్మానించారు. రాష్ట్రంలో సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించారు. గత ప్రభుత్వం మళ్లించిన కేంద్ర ఆర్థిక సంఘం నిధులను గ్రామ పంచాయతీలకు, స్థానిక సంస్థలకు వచ్చే విధంగా చేయాలని, సర్పంచుల సమస్యలను పరిష్కరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తురకపాలెం సర్పంచ్ సూర్య ప్రకాష్, గొడవర్రు సర్పంచ్ బీరం జానకీదేవి, వెంగళాయపాలెం సర్పంచ్ ఎన్.లలిత కుమార్, మేడికొండూరు సర్పంచ్ పూల నాగమణి పాల్గొన్నారు.

కృష్ణ తేజను సన్మానిస్తున్న పెనుమాల సునీత

కార్పొరేషన్ స్వాధీనం చేసుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్ ఆర్డినెన్సు ప్రకారం విలీనం కాబడిన 6 గ్రామాల రికార్డులను నగర పాలక సంస్థ స్వాధీనం చేసుకోవాలని పౌర సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. సోమవారం స్థానిక జవహర్ వీధిలోని వివేక్ భవన్ లో పౌర సంఘం ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘం కన్వీనర్ రమణరాజు మాట్లాడుతూ కాకినాడ నగర పాలక సంస్థ తక్షణమే గవర్నర్ ఆర్డినెన్సు ప్రకారం 6 గ్రామాల విలీనానికి చెందిన పంచాయతీ రికార్డులు స్వాధీనం చేసుకోవాలన్నారు. వంద రోజుల కార్యాచరణలో భాగంగా అర్బన్ గ్రామాల్లో పౌర సమావేశాలు పూర్తయ్యాయన్నారు. త్వరలో 8 అర్బన్ గ్రామాల విలీన సాధనపై విస్తృత స్థాయి సదస్సు వాకలపూడిలో జరుగుతుందని తెలిపారు. తేది స్థలం వివరాలు ప్రకటిస్తామన్నారు. ఈ కార్య క్రమంలో గింజాల శ్రీనివాసరావు, తిరుమలశెట్టి నాగేశ్వరరావు, పెద్దింశెట్టి రామకృష్ణ, చింతపల్లి అజయ్‌కుమార్, జుత్తుక రమణ, మేడిశెట్టి వెంకటరమణ, సలాది శ్రీనివాసబాబు పాల్గొన్నారు.

యువతకు సర్టిఫికెట్ల అందజేత

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్స్ అందిస్తున్న అరబిందో ప్రతినిధులు

ప్రతిభా కేంద్రాల్లో శిక్షణ పూర్తి చేసుకున్న యువతీ యువకులకు సోమవారం సర్టిఫికెట్లను అందజేశారు. మహిళా నైపుణ్యాభివృద్ధి కేంద్రం(డబ్ల్యూ ఎస్‌డిసి), ప్రతిభ కేంద్రాల ద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న 54 మంది యువతకు లైఫియస్ ఫార్మా లిమిటెడ్ జనరల్ మేనేజర్ వి.సాంబశివరావు, డిఆర్‌డిఎ ఎపిఎం ఎస్.శ్రీధర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ యువత ఎంతగా తన మేధస్సును వినియోగిస్తే అంతగా ఫలితాలు వస్తాయన్నారు. 'అరబిం దో ఫార్మా ఫౌండేషన్ ద్వారా నగర యువతతో పోటీగా గ్రామీణ యువత పోటీ పడేలా నిపుణులైన వారితో బేసిక్ కంప్యూటర్ ప్రోగ్రామ్స్, ఎంఎస్ ఆఫీస్, ఎక్సెల్, వర్డ్, పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ వంటి ప్రోగ్రాముల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే మహిళా నైపుణ్య అభివద్ధి కేంద్రం ద్వారా మహిళలకు తగిన నైపుణ్యాన్ని అందించే ఉదేశ్యంతో కుట్టుపని, చీర పెయింటింగ్, డిజైనర్ బ్లౌజ్‌లు కుట్టడం మొదలైన వాటిలో శిక్షణను ఇచ్చి వారి ఆర్థిక స్వాతంత్ర్యానికి, సమాజంలో స్వతంత్రులుగా ఎదగడానికి, స్వావలంబన కలిగి, స్వంత వ్యాపారాన్ని ప్రారంభించడానికి అరబిందో ఫార్మా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి మంత్రి లోకేష్ ప్రణాళికలు

ప్రజాశక్తి - సామర్లకోట

కిట్లు పంపిణీ చేస్తున్న జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు

విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా తీర్చిదిద్దుటకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధునిక ప్రణాళికలు రచిస్తున్నారని జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాసాచార్యులు చౌదరి అన్నారు. సోమవారం మండలంలోని జి.మేడపాడు పాలకుర్తి సుబ్బారావు జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పటాని దేవి, ఎంపిటిసి సభ్యులు, పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టూడెంట్ కిట్ల పంపిణీ

జగ్గంపేటలో విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ

ప్రజాశక్తి -యంత్రాంగం

జగ్గంపేటలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్స్‌ను ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నెల రోజుల వ్యవధిలోనే విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని అంది పుచ్చుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణులై మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వి. శ్రీనివాస్, నాయకులు మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, బచ్చల సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు. **పెద్దాపురం** స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ చేశారు. అలాగే స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రాన్ని సోమవారం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన భవిత కేంద్రం విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులకు పెడుతున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ కేంద్రం ద్వారా బాలలకు అందజేస్తున్న సౌకర్యాలు, ప్రతి వారం నిర్వహించే ఫిజియోథెరపీ నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి స్టూడెంట్స్ కిట్స్‌ను అందచేశారు. ఈ కార్యక్రమాల్లో డివైఇఒ ఎన్.వెంకటేశ్వరరావు, ఎంఇఒలు శర్మ, చౌదరి, మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు, ఎంపిపి పెంకే సత్యవతి, ఎంపిడిఒఉషారాణి, మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి, మహాత్మా గాంధీ స్కూల్ హెచ్‌ఎం ఎంఎల్.శివజ్యోతి, భవిత కేంద్రం సిబ్బంది బి.దుర్గాప్రసాద్, బి.ఆనందరావు కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యకరంగా ఉంటామని ఎంఇఒలు ఎ.వి.వరప్రసాద్, మచ్చ సాహెబ్ అన్నారు. సోమవారం మండలంలో మెర్లపాలెం, తాడిపూడి, ర్యాలి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను వారు సందర్శించారు. వర్షాకాలం సందర్భంగా విద్యార్థులకు సీజనల్ వ్యాధులు రాకుండా ఏ విధమైన చర్యలు తీసుకోవాలో వివరించారు. అనంతరం అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రావులపాలెం శ్యామ్ అడ్వాన్స్ ఫిజియోథెరపీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ అధినేత ఫిజియోథెరపిస్ట్ మోహిత్ సమకూర్చిన హోమియో మందులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం చింత శ్యామ్ కుమార్, సరిదే ప్రసాద్, చెల్లు సత్తిబాబు, మాణిక్యాలరావు, సుధాకర్ బాబు పాల్గొన్నారు.

ఇవిఎం, వివిప్యాట్‌లకు పటిష్ట భద్రత

ప్రజాశక్తి - కాకినాడ

ఇవిఎం, వివిప్యాట్‌లకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని కలెక్టర్ షాన్ మోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వద్ద ఉన్న ఇవిఎం, వివిప్యాట్ గోదామును రెవెన్యూ, ఎన్నికలు, అగ్నిమాపక శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఇవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ప్రతి నెల ఇవిఎం, వివిప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ డాక్టర్ డి.తిప్పేనాయక్, ఆర్‌డిఒ ఇట్ల కిషోర్, తహశీల్దార్ కె.చిన్నయదొర, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఎం.జగన్నాథం పాల్గొన్నారు.

కాలువపై పాక తొలగింపు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని గాడిమొగ పంచాయతీ తిమ్మరాజపురం గ్రామానికి చెందిన పులపకూర కృష్ణమూర్తి, పులపకూర మల్లేశ్వరరావు నూతన గృహాన్ని నిర్మించుకునే క్రమంలో కాలువపై తాత్కాలికంగా పాకను వేసుకుని నివాసం ఉంటున్నారు. అయితే ఆక్రమణల పేరుతో పంచాయతీ అధికారులు ఉన్నఫలంగా పాకను తొలగించడంపై బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువకు పైపు వేసి నీరు పోయేందుకు వీలుగానే పాకను వేసుకున్నామని, తమ గృహ నిర్మాణం పూర్తికాలేదని ఇప్పుడు ఎక్కడకు పోవాలని ప్రశ్నించారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి విజెవి రమణ మాట్లాడుతూ పాక వల్ల నీరు పోవడం లేదని గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో ముందస్తుగా సమాచారం ఇచ్చి తొలగించామని చెప్పారు.

రక్తదానం ద్వారా ప్రాణాలు నిలపండి

ప్రజాశక్తి - పెద్దాపురం

రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలు నిలపవచ్చని సాయి సేవా గ్రూప్ సభ్యులు అద్దేపల్లి రమేష్ అన్నారు. స్థానిక మెయిన్ రోడ్డులోని తాళ్లూరి వారి సత్రంలో సాయి సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ, పెద్దాపురం రోటరీ క్లబ్ అనుసంధానంతో ఈ శిబిరం నిర్వహించామన్నారు. ఈ శిబిరంలో 130 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి మిషన్ అన్నపూర్ణ సహాయ నిధి దేవత రాజేష్ పౌష్టికాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి సునీల్, పసుమర్తి కృష్ణ, అత్తిం రమేష్, సోమరాజు, కరెడ్ల రాజా పాల్గొన్నారు.

In the Court of the VIth Additional District Judge at Kakinada
G.O.P. No. 42/2024
(In the matter of Sale of Minors Property by Guardians Kovvuri Ananda Surya Bhaskar Reddy and Kovvuri Tejaswi)
Between:
Kovvuri Jyothi ...**Petitioner**
AND
Nil ...**Respondent**

పై నెంబరు పిటిషను పిటిషనరు గారు మైనర్ కొవ్వూరి ఆనంద సత్య సూర్య భాస్కర్‌రెడ్డి మరియు కొవ్వూరి తేజశ్వి తరుపున ది. 28-1-2023 (దస్తావేజు నెం. 358/2023) గల క్రియ దస్తావేజు Anti Ratifying చేయుట కొరకు దాఖలు చేసుకొనియున్నారు. కావున సదరు పిటిషనుపై ఎవరికైనను ఏవిధమైన అభ్యంతరములు ఉన్ననూ **ది. 14-8-2024 సం॥ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి తమ ఆక్షేపణలు తెలుపుకొనవలెను.

SCHEDULE
Previously in East Godavari District, Presently in Kakinada District, Biccavolu Sub Registry, Pedapudi Mandal, Gollala Mamidada Gram Panchayat, Gollala Mamidada Village, Zeroyathi Wet, R.S. No. 376-4 an extent of Ac. 1-68 cents Eastern side an extent of Ac. 1-18 cents in which Western side, Southern part an extent of Ac. 0-33 cents or 0-133 Hectors of land bounded by:
EAST: Land belongs to Tadi Vijaya Kumar Reddy, **WEST:** Land belongs to Dwarampudi Rama chandra Reddy and others. **NORTH:** Land belongs to Tadi Leelananda Ravi Kumar Reddy to some extent, land belongs to Dwarampudi Venkanna to some extent. **SOUTH:** Road.
With in the above boundaries an extent of Ac. 0-33 cents or 0-133 hectors with all easementary rights, water sources etc.,
K.V.S.V.LAKSHMAJI RAO
Advocate, Kakinada
Cell: 9866211196

In the Court of the IInd Additional Junior Civil Judge at Kakinada
S.C. No. 1/2021
Between:
State Bank of India, Rep. by its Branch Manger, Jagannaickpur Branch, Kakinada ...**Plaintiff**
AND
Adapa Nageswara Rao ...**Respondent**
To:
Adapa Nageswara Rao, S/o. Venkata Ramana, Hindu, R/o. H.No. 17-10-342/221, Dairy Farm Center, Swarnandhra Colony, Kakinada.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు దావా సమన్లు పంపిన మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 13-8-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
K.V.S.V.LAKSHMAJI RAO
Advocate, Kakinada
Cell: 9866211196

మహారాజశ్రీ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 1135/2023
Between:
Nalamati Abbai Chowdary ...**Plaintiff**
AND
Yeluri Venkata Siva Prasad and another ...**Defendants**
D-1: Yeluri Venkata Siva Prasad, S/o. Venkata Ramana, D.No. 3-71, Gollalamamidada, Pedapudi Mandal
D-2: Yeluri Sri Lakshmi, W/o. Venkata Siva Prasad, D.No. 3-71, Gollalamamidada, Pedapudi Mandal.

సదరు పై నెంబరు దావా గ్రంధమున మీకు శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు జారీ చేసియున్నప్పటికిన్నీ ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **ది. 08-08-2024వ సం॥ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మహారాజశ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరు కాగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
N.S.R.N.CHOWDARY
P.MANGA DEVI
కాకినాడ Advocates, Kakinada
ది.18-7-2024 Cell: 9848222565

మహారాజశ్రీ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 435/2023
O.S. No. 1135/2023
Between:
Nalamati Abbai Chowdary ...**Petitioner**
AND
Yeluri Venkata Siva Prasad and another ...**Respondents**
R-1: Yeluri Venkata Siva Prasad, S/o. Venkata Ramana, D.No. 3-71, Gollalamamidada, Pedapudi Mandal
R-2: Yeluri Sri Lakshmi, W/o. Venkata Siva Prasad, D.No. 3-71, Gollalamamidada, Pedapudi Mandal.

సదరు పై నెంబరు గ్రంధమున శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసియున్నప్పటికిన్నీ ఉద్దేశ్య పూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **ది. 08-08-2024వ సం॥ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మహారాజశ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరు కావలయును. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
N.S.R.N.CHOWDARY
P.MANGA DEVI
కాకినాడ Advocates, Kakinada
ది.18-7-2024 Cell: 9848222565

In the Court of the Civil Judge (Junior Division) at Bhimadole, Eluru District
O.S. 50/2019
Between:
Yalamarthi Sameera, rep. by her GPA Holder, Yalamarthi Sudharani ...**Plaintiff**
Vs
Yalamarthi Rammohana Rao Chowdary & Others ...**Defendants**
To:
కాకర్ల సీతాలక్ష్మి, (D4), W/o. అజయ్ గోష్, R/o. D.No. 4-21, K.Bapaiah, పసలపూడి, ఉండ్రాజవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా.

పై నెంబరు దావాను వాది అయిన యలమర్తి సమీర గారు భీమడోలు కోర్టులో ప్రతివాదులపై దాఖలు చేసియున్నారు. సదరు దావా గ్రంథంలో 4వ ప్రతివాది అయిన కాకర్ల సీతాలక్ష్మి, W/o. అజయ్ గోష్, R/o. పసలపూడి, ఉండ్రాజవరం అను వారికి నోటీసు నిమిత్తం ది. 16-8-2024వ తేదీకి వాయిదా అయివున్నది. కావున 4వ ప్రతివాది పై కోర్టు వారి ఎదుట **ది. 16-8-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల వారిని ఎక్సుపార్టీ చేసి దావా తీర్మానము చేయబడును.
డి.సత్యనారాయణ
భీమడోలు **ఎస్.గోపాలకృష్ణ**
ది.29-7-2024 వాది తరపు న్యాయవాదులు

KAKINADA MUNICIPAL CORPORATION
'e' PROCUREMENT NOTIFICATION
Roc No. 7298/2023/F1, **Dated: 22-07-2024**
Tenders invited through AP e procurement platform for 26 conservancy articles with an estimated contract value of **Rs. 1,34,39,500/-** from the eligible in Andhra Pradesh Registered contractors in the following manner.
Twenty-Six conservancy articles for an amount of Rs. 1,34,39,500/-

Last date and time for downloading bid documents	: 22-08-2024 upto 02-00 PM
Last date and time for submission of bids	: 22-08-2024 upto 02-30 PM
Bids opening date and time	: 22-08-2024 upto 03-00 PM

Tender Inviting Authority :
Commissioner, Municipal Corporation, Kakinada
Mail: Call Centre Phone: 0884-2357722
Further details can be seen at 'e' procurement market place at the www.apeprocurement.gov.in
Sd/- **COMMISSIONER**
MUNICIPAL CORPORATION,
KAKINADA

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.P. No. 21/2024
Between:
1) Munjuluri Venkateswara Rao, S/o. Punnayya, Hindu, aged 53 years, R/o. D.No. 4-94, Surya Complex, Kadiyam Village and Mandal, E.G.Dist.,
2) Munjuluri Madhavi, W/o. Venkateswara Rao, Hindu, aged 43 years, R/o. D.No. 4-94, Surya Complex, Kadiyam Village and Mandal, E.G.Dist., ...**Petitioners**
AND
1) Grandhi Rajendra Prasad, S/o. Subbarao, Hindu, aged 34 years, R/o. Opp. Andhra Bank (Union Bank), Kadiyam, E.G.Dist.,
2) Gudala Siva, S/o. Nageswara Rao, Ice Business, Hindu, aged 36 years, R/o. Beside High School, Main Gate, Opp. Karur Vysya Bank, Kadiyam, Kadiyam Mandal, E.G.Dist.,
3) Lanka Kanakalakshmi, W/o. Srinivasa Rao, Ration Shop dealer, R/o. Turpupeta, Near Vinayaka Temple, Arthamuru, Mandapeta Mandal.
4) Satti Sridevi (Yoga Teacher), W/o. Srinivasa Reddy (late), Hindu, aged 42 years, R/o. Chintalathota, Arthamuru, Mandapeta Mandal.
5) Borra Venkata Dhanalakshmi, W/o. Venkateswarlu (late), Hindu, aged 58 years, R/o. D.No. 11-5-3/G, Srinivasapuram, Kovuru, W.G.Dist.,
6) Kaki Subramanyam, rep. by its Managing Director, Sivajyothi Finance, Sri Haritha DSR Automobiles, Beside HP Petrol Bunk, Kadiyam, Kadiyam Mandal, E.G.Dist.,
7) G.Satyanarayana Reddy @ Anjireddy, S/o. Krishna Reddy, Hindu, aged 45 years, R/o. Rayavaram Sivaru, Rayavaram Mandal.
...**Respondents**

పై గ్రంధములో పిటీషనరు/ డెటరు తనకు గల అప్పులు చెల్లించు శక్తి లేదని ఇన్సాల్వెంటుగా/ దివాళాదారుగా డిక్లేరు చేయమని కోరుచూ పై పిటీషను దాఖలు చేసియున్నారు. కావున పైన తెలిపిన రెస్పాండెంట్సుకు గాని, ఎవరికైనా పై గ్రంధములో ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల **ది. 05-8-2024వ తేదీన** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరై వారికి గల అభ్యంతరములు పై కోర్టు వారి ఎదుట మనవి చేసుకోవలెను. కావున ఎల్లరుకు తెలియపర్చడమైనది.
డి.వెంకటేశ్వరరావు
రాజమండ్రి అడ్వకేటు, రాజమండ్రి
28-7-24 సెల్: 9553415136